## శాకాంబరీ అలంకరణలో వాసవీ దేవి



ప్రత్యేకాలంకరణలో అమ్మవారు

**సంతనూతలపాడు, జూలై 18 (ఆంధ్రప్రభ):** స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఆషాడ మాసంలో భాగంగా శుక్రవారం రాత్రి శాకాంబరి అలంకారంలో వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు నేలబట్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ వేడుకలకు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కూరగాయలు, పండ్లుతో వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని ఆషాడ మాసంలో భాగంగా అలంకరించారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదా లు పంపిణీ చేశారు.

## పాఠశాలకు కుర్చీలు బహూకరణ

**సింగరాయకొండ, జులై 18 (ఆంధ్రప్రభ):** జరుగుమల్లి మండలం నందనవనం గ్రామానికి చెందిన పందిళ్ల. కొండలరావు (బిల్డర్ ) శుక్రవారం సింగరాయకొండ మండలం పాత సింగరాయకొండ గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలకు 13000 వేలు రూపాయలు విలువ చేసే కుర్చీలను పాఠశాలకు బహూకరించారు. ఈ సందర్భంగా కొండలరావు మాట్లాడుతూవిద్యార్థులు బాగా చదువుకోని ఉన్నత స్థానానికి ఎదగాలని కోరారు. ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్. పద్మజ మాట్లాడుతూ చిన్న వయసులోనే దాన, ధర్మాలుగుణాలు కలిగినందుకు వారిని అభినందిస్తూ విద్యార్థులు వారిని స్ఫూర్తి గా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి. శ్రీనివాసరావు . పాఠశాల ఉపాధ్యాయ సెక్రటరీ . సూర్య నారాయణ , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని కొండలరావు ని ద్దుషాలువతో ఘనంగా సన్మానించారు.

## శాంతమ్మ భౌతికకాయానికి నివాళి



శాంతమ్మ భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్

**సంతనూతలపాడు, జూలై 18 (ఆంధ్రప్రభ)** : మండలంలోని పేర్ణమిట్టలో శుక్రవారం టిడిపి నాయకులు కొండ్రగుంట సురేష్ తల్లి శాంతమ్మకు సంతనూతలపాడు శాసనసభ్యులు బిఎన్ విజయ్ కుమార్ ఘన నివాళులర్పించారు. సురేష్ తల్లి శాంతమ్మ (75) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. పేర్ణమిట్టలో గల సురేష్ గృహమునందు వారి తల్లి శాంతమ్మ మృతదేహాన్ని ఎమ్మెల్యే విజయ్ కుమార్ సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు, 40వ డివిజన్ కార్పొరేటర్ తెళ్ళ చంద్రశేఖర్, టిడిపి నాయకులు ఈదర విష్ణువర్ధన్, ప్రత్తిపాటి శ్రీనివాసరావు, పి వెంకటేశ్వర రావు, చిట్టంశెట్టి శ్రీనివాసరావు, శీలం రామారావు, తెళ్ళ చిన్న, తన్నీరు వెంకట్రావు, పాటిబండ్ల రాము శాంతమ్మకు ఘన నివాళులు అర్పించారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై అనుక్

**పొన్నలూరు, జులై 18 (ఆంధ్రప్రభ):** మాదక ద్రవ్యాలు , సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్ ఐ అనుక్ విద్యార్థులకు తెలిపారు. మాదక ద్రవ్యాల వినియోగం, సైబర్ నేరాలు, బెట్టింగ్ పై స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులకు ఎస్ ఐ అనుక్ శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు బానిసలైతే బ్రతుకు బుగ్గిపాలవుతుందని,డ్రగ్స్ కు దూరంగా ఉన్నప్పుడే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని తెలిపారు.గంజాయి వంటి మాదక ద్రవ్యాలు సేవించినా, విక్రయించిన, రవాణా చేసినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సైబర్ నేరాలు పట్ల అవగాహన కలిగి ఉండి మీ విలువైన ధనాన్ని కాపాడుకోవాలని కోరారు.అత్యాశలకు పోయి సైబర్ నేరాలలో బాధితులు కావొద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పల్లెపాలెం హైస్కూల్‌ను అప్‌గ్రేడ్ చేయాలి

**కొత్తపట్నం, జూలై 18 (ఆంధ్రప్ర):** పల్లెపాలెం(సౌత్) లోని మండల ప్రజా పరిషత్ స్కూల్ ను 10వ తరగతి వరకు అప్ గ్రేడ్ చేయాలని గ్రామస్తులు స్పందనలో అర్జీ ఇవ్వడం జరిగింది. దానిపై స్పందించిన కలెక్టర్ డీఈఓ ను సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించాలని ఆదేశాలు ఇచ్చారు. దాని నిమిత్తం ఒంగోలు ఉప విద్యాశాఖ అధికారి చంద్రమౌలేశ్వరరావు శుక్రవారం సాయంత్రం సౌత్ పల్లెపాలెం మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలను పరిశీలించి, సందర్శించి హై స్కూలుకు ఏర్పాటు చేయడానికి వసతులు ఉన్నాయెా లేవో పరిశీలించారు. గ్రామస్తుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. పల్లెపాలెం నుండి కొత్తపట్నం హైస్కూల్ కు సుమారు 370 మంది విద్యార్థులు వెళుతున్నారని, మరో 300 మంది విద్యార్థులు ప్రైవేట్ స్కూల్ కి వెళ్తున్నారు. ఐదవ తరగతి చదివిన విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో దూరము వెళ్లలేక డ్రాప్ అవుట్ గా మారుతున్నారు. గతంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల గా ఉండదని అయితే 2009వ సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని రద్దు చేసింది అన్నారు. అప్పటినుండి డ్రాప్ అవుట్స్ పిల్లలు ఎక్కువ అవుతున్నారు. దీనిపై ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ కు అర్జీ సమర్పించడం, అనంతరం విద్యా శాఖ మంత్రి లోకేష్ బాబు దృష్టికి తీసుకుని వెళ్లి చర్చించి హై స్కూల్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటికీ పలుమార్లు స్పందనలు అర్జీ ఇవ్వడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. పరిశీలన నిమిత్తం వచ్చిన ఉపవిద్యాశాఖ అధికారి గ్రామస్తులతో మాట్లాడుతూ హై స్కూల్ ఏర్పాటు చేయాలి అంటే ఎనిమిది రూములు కచ్చితంగా ఉండాలని, హెచ్‌ఎం రూమ్ ఒకటి స్టాఫ్ రూమ్ ఒకటి 6 రూములు తరగతులకు ఉండాలన్నారు. వీటితోపాటు మరుగుదొడ్ల సౌకర్యం, క్రీడా ప్రాంగణం, చూపించాలన్నారు. ఐదు ఎకరాలు స్థలం స్కూల్ పేరిట రిజిస్ట్రేషన్ చేయాలన్నారు. సౌత్ పల్లెపాలెం స్కూలు ఉన్నత పాఠశాలగా అప్గ్రేడ్ చేయాలని ఏప్రిల్ రెండో తేదీన పల్లెపాలెం పంచాయతీ ఏకగ్రీవంగా తీర్మానించింది. ఏప్రిల్ 9వ తేదీన మండల పరిషత్ కార్యాలయం ఎంపీపీ అధ్యక్షతన తీర్మానము, మే 8వ తేదీన జిల్లా పరిషత్ సీఈవో తీర్మా నుంచి, జిల్లా విద్యాశాఖ అధికారి ఏ కిరణ్ కుమార్ కు పంపడం జరిగింది. అనంతరం ఉపవిద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలకు హైస్కూల్ గా మారడానికి ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు అవసరము ప్రభుత్వ పాఠశాలకు కూడా అవేవసరమన్నారు. హైస్కూల్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించి గ్రామస్తుల అభిప్రాయాలను జిల్లా విద్యాశాఖ అధికారి కి నివేదిక సమర్పించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారిని పద్మావతి, ఎంపీటీసీ నరసింహారావు మాజీ ఎంపీటీసీ శ్రీనివాసరావు, సౌత్ స్కూల్ చైర్మన్, పిన్ని దేవప్రసాద్ విశ్రాంత ఉపాధ్యాయుడు పిన్ని యానాధరావు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



గ్రామస్తులతో మాట్లాడుతున్న డిప్యూటీ డీఈవో చంద్రమౌళీశ్వరరావు

## పారిశుధ్య కార్యక్రమాలు పరిశీలన

**పొన్నలూరు, జులై 18 (ఆంధ్రప్రభ):** పొన్నలూరు, సింగరబొట్ల పాలెం గ్రామ పంచాయతీలలో జరుగుతున్న పారిశుధ్య కార్యక్రమాలను ప్రకాశం జిల్లా జడ్పీ సీఈఓ బి.చిరంజీవి శుక్రవారం పరిశీలించారు. ఇంటింటి నుండి చెత్త సేకరణ పరిశీలనలో భాగంగా ముందుగా సింగరబొట్లపాలెం గ్రామంలో పర్యటించిన ఆయన ప్రతిరోజు ఇంటింటి నుండి చెత్త సేకరణ జరుగుతుందా,లేదా అని గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు.ఇంటి నుండే తడి చెత్త , పొడి చెత్తని విడివిడిగా సేకరించాలని హరిత రాయబారులకు అవగాహన కల్పించారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించి అక్కడ తయారవుతున్న వర్మి కంపోస్ట్ ను, నాడప్ పిట్స్ పరిశీలించి సలహాలు,సూచనలు అందజేశారు. అనంతరం పొన్నలూరు గ్రామ పంచాయతీ పరిధిలో చేపడుతున్న చెత్త సేకరణను పరిశీలించారు.చెత్త సేకరణ కు సంబంధించిన వివరాలను కార్యదర్శిని అడిగి తెలుసుకున్నారు.మండల కేంద్రమైన పొన్నలూరులో 5000 జానాభాకి ఒక చెత్త ఆటోతో పాటు, 4 చెత్త రిక్షాలు కోనాలని ఆదేశించారు. ఆయా గ్రామాలలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ తడి చెత్త, పొడి చెత్త,ప్రమాదకర చెత్త గురించి వివరించి వాటిని వివరించే పాంప్లెట్ లను గ్రామ ప్రజలకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ డాక్టర్ పి సుజాత, పంచాయతీ కార్యదర్శులు గీత, నారాయణ, గ్రామ నాయకులు మండవ ప్రసాద్, రమణా రెడ్డి , హరిత రాయబారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



కరపత్రాలను పంపిణీ చేస్తున్న జెడ్పీ సీఈవో చిరంజీవి

# ఉపాధ్యాయుల కోసం ఎదురుచూపులు

**కొత్తపట్నం, జూలై 18.( ఆంధ్రప్రభ):** గ్రామీణ ప్రాంత విద్యార్థులు డ్రాప్ ఔట్స్ కాకుండా ఉండేందుకు హైస్కూల్లోనే ఇంటర్మీడియట్ నిర్వహించాలని ప్రణాళికలు సిద్ధం చేసింది అయితే ఉపాధ్యాయులు ఇవ్వకపోవడం తో విద్యార్థులు రోడ్ల వెంట పడవలసి వచ్చిందని తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. హైస్కూల్ ప్లస్ విద్యార్థులు తొలుత జిల్లా విద్యాశాఖ అధికారి ని కలిసి తమ గోడును విన్నవించుకున్నారు. డీఈవో ఏ కిరణ్ కుమార్ హై స్కూల్ హెచ్ఎం ను విద్యార్థులు ఒంగోలులో వచ్చి కలవడం పట్ల అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఫలితం లేకపోవడంతో ఈనెల 14వ తేదీన స్పందన హాల్లో జాయింట్ కలెక్టర్ ను కలిసినట్లు తెలిసింది. స్పందించిన జెసి డి ఓ ఏ కిరణ్ కుమార్ ను తక్షణమే కొత్తపట్నం హై స్కూల్ ప్లస్ వెళ్లి పరిస్థితి పరిశీలించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. దీంతో డీఈవో ఏ కిరణ్ కుమార్ 14వ తేదీ సాయంత్రం కొత్తపట్నం హై స్కూల్ సందర్శించి హై స్కూల్ ప్లస్ విద్యార్థుల వివరాలను వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిఇఓ హై స్కూల్ ప్లస్ కు మండల, హై స్కూల్ పరిధిలో గాని పీజీ చేసి ఉన్న ఉపాధ్యాయులచే విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించే విధంగా చర్యలు తీసుకుంటే బాగుంటుందని సున్నితంగా చెప్పినట్టు తెలిసింది. గతంలో డీఈవో ఉత్తర్వులనే భే కాతరు చేసి డిప్యూటేషన్ పై కొత్తపట్నం రాని ఉపాధ్యాయులు కేవలం హై స్కూల్ హెచ్ఎం ఎంఈవోలు చెబితే ఎలా వస్తారు అని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ప్రభుత్వమే హై స్కూల్ ప్లస్ వారిని సమీపంలో ఉన్న జూనియర్ కళాశాల లకు పంపిస్తే బాగుంటుందని విద్యార్థులు తల్లిదండ్రులు వేడుకుంటున్నారు. వాస్తవంగా డీఈవో పరిధిలో ప్రస్తుతం ఉపాధ్యాయులు ఖాళీగా లేరు. ఇటీవల బదిలీలు జరిగిన నిమిత్తం పాఠశాలల్లో సర్ప్లస్ ఉపాధ్యాయులు కూడా తీసివేసి సెక్షన్ల మేరకు ఉపాధ్యాయులను పంపడం జరిగింది.ఉపాధ్యాయులను నియమించక, వేరే కాలేజీలకు కలపక పోవడంతో మా పిల్లలు విద్యాపరంగా తీవ్రంగా నష్టపోతున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులు ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారులు కలిస్తే మా పరిధిలో లేదు డి ఈ ఓ పరిధిలో ఉందని, డీఈఓ ను కలిస్తే చూద్దాం ఆలోచిద్దాం అని అంటున్నారే తప్ప శాశ్వత పరిష్కారం వైపు అడుగులు వేయడం లేదు.

## రహదారి దాటేందుకు అవస్థలు

**మద్దిపాడు, జూలై 18 (ఆంధ్రప్రభ):** మండల పరిధిలోని దొడ్డవరప్పాడు గ్రామానికి చెందిన రైతుల పొలాలు జాతీయ రహదారికి ఆవతల వైపు ఉన్నాయి. పొలానికి వెళ్లి ఏ పని చేయాల్సి ఉన్న జాతియ రహదారిని దాటాల్సి వస్తుంది. దీంతో ఇక్కడ ప్రమాదాలు జరుగుతు న్నాయనే కారణంతో ఇటీవల హైవే అధికారులు ఇక్కడ రోడ్డును మూసివేశారు. దీంతో రైతులకు కష్టాలు మొదలుయ్యాయి. కొందరు రోడ్డు ను దాటేందుకు ప్రయత్నిస్తున్నారు. మరి కొంతమంది కోష్టాలు సెంటర్ వద్ద వచ్చి అక్కడి నుంచి యుటర్న తీసుకొని పొలాలకు వెళ్తున్నారు. పొలం పనులు చూసుకొని తిరిగి రావాలంటే మరలా రాంగ్ రూట్లో ప్రయాణం చేయాల్సి వస్తుందని రైతులు చెబుతున్నారు. ప్రయాణం చేసేటప్పుడు ఎప్పుడు ఏం ప్రమాదం జరుగుతుందోనన్న ఆందళన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా ఎస్సి కాలనీలో శ్మశాన వాటిక సమస్య ఉంది. డ్రైనేజీలు లేకపోవడంతో మురుగునీరంతా రోడ్లపై చేరుతుంది. దీంతో ఆ కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.


**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం: 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ-110025 సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపె రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా ఉ॥11.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరి యు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

**వేలం తేది : 29-జులై-2025న ఉ॥11.00గం॥లకు**

| క్ర.సం. | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు |
|---|---|---|---|
| 1 | జూబ్లీహిల్స్ | 03942515282 | అంబటి అజయ్‌బాబు |

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్